# పిఎల్‌జిఏలో పార్టీని బోల్శివీకరిస్తూ ప్రజాపునాదిని పెంపొందించండి!

# ప్రజలపై యుద్ధం 'ఆపరేషన్ గ్రీన్ హంట్'ను ఓడించే లక్ష్యంతో

# చొరవను నిరంతరం చేతిలో ఉంచుకుంటూ గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేయండి!

పిఎల్‌జిఏ 13వ వార్షికోత్సవం సందర్భంగా సి.పి.ఐ. (మావోయిస్టు) సిఎంసి సందేశం

# పిఎల్‌జిఏలో పార్టీని బోల్షివీకరిస్తూ ప్రజాపునాదిని పెంపొందించండి!

# ప్రజలపై యుద్ధం 'ఆపరేషన్ గ్రీన్ హంట్'ను ఓడించే లక్ష్యంతో

# చొరవను నిరంతరం చేతిలో ఉంచుకుంటూ గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేయండి!

## పిఎల్‌జిఏ 13వ వార్షికోత్సవం సందర్భంగా సి.పి.ఐ. (మావోయిస్టు) సిఎంసి సందేశం

**ప్రియమైన కామ్రేడ్స్, ప్రజలారా!**

ప్రపంచ సోషలిస్టు విప్లవంలో భాగంగా భారత నూతన ప్రజాస్వామిక విప్లవ విజయం కోసం, అంతర్జాతీయ కార్మికవర్గ సైన్యానికి చెందిన ఒక విభాగంగా, భారత విప్లవ మహోపాధ్యాయులు కామ్రేడ్స్ చారుమజుందార్, కన్హాయ్ చటర్జీల పథ నిర్దేశంలో మన ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం (పిఎల్‌జిఏ) ఆవిర్భవించింది. 2013 డిసెంబర్ 2 నాటికి అది 13 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతోంది. ఈ సందర్భంగా మన గెరిల్లాజోన్లు, ఎర్రపోరాట ప్రాంతాలన్నింటా 13వ వార్షిక వారోత్సవాలను జరపాల్సిందిగా, పిఎల్‌జిఏలో పార్టీని బోల్షివీకరిస్తూ ప్రజాపునాదిని పెంపొదిస్తూ, భారత విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలించే లక్ష్యంతో దోపిడి పాలకవర్గాలు సాగిస్తున్న ప్రజలపై యుద్ధం 'ఆపరేషన్ గ్రీన్ హంట్'ను ప్రజాయుద్ధం ద్వారా ఓడించేందుకై చొరవను నిరంతరం చేతిలో ఉంచుకుంటూ గెరిల్లాయుద్ధాన్ని తీవ్రతరం చేస్తూ విస్తరించాల్సిందిగా సి.పి.ఐ. (మావోయిస్టు) సెంట్రల్ మిలటరీ కమీషన్ (సిఎంసి) పిలుపునిస్తోంది.

ఈ సంవత్సరంలో 150 మందికి పైగా కార్మికవర్గ ఉత్తమ పుత్రికలు, పుత్రులు, సాధారణ ప్రజానీకం అత్యంత విలువైన తమ ప్రాణాలను అర్పించారు. ఇందులో రాష్ట్ర స్థాయి నాయకులు కామ్రేడ్స్ గంటి ప్రసాదం, మహిత, సుధాకర్, పార్టీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ జువ్వాజి వెంకట సుబ్బయ్య, విప్లవ రచయిత కామ్రేడ్ ఆలూరి భుజంగరావ్, బీహార్ ఆర్‌సిఎం కా.లవ్‌లేశ్ సింగ్ (ప్రశాంత్), జడ్‌సిఎం/డివిసిఎంలు బీహార్‌కు చెందిన కామ్రేడ్స్ ధర్మేంద్ర యాదవ్, ప్రఫుల్ల యాదవ్, మిథలేష్ యాదవ్, దండకారణ్యానికి చెందిన శంకర్, ఇందిర, ఎన్‌టికి చెందిన కామ్రేడ్ పుష్ప తదితర నాయకత్వ కామ్రేడ్స్ అమరులయ్యారు. అనేక మంది కామ్రేడ్స్ శత్రువు జరిపిన కుట్రపూరిత, మోసపూరిత, పాశవిక బూటకపు ఎన్‌కౌంటర్లలో అమరులు కాగా,

వాడు జరిపిన దాడులను, టిపిసి, పిఎల్ఎఫ్ఐ వంటి విప్లవ ప్రతిఘాతుక ముఠాల దాడులను వీరోచితంగా తిప్పికొడుతూ మరికొందరు కామ్రేడ్స్ తమ నెత్తురు చిందించారు. మన పార్టీ, పిఎల్‌జిఏ నాయకత్వంలో చేపట్టిన ఎత్తుగడల ఎదురుదాడులను సఫలం చేయడం కోసం ప్రాణాలకు తెగించి పోరాడుతూ కొంతమంది కామ్రేడ్స్ నేలకొరిగారు. ఈ కాలంలో అనేక వీర వనితలు పోరాడుతూ తమ ప్రాణాలర్పించారు. శత్రువు సాగించిన సామూహిక ఊచకోతలలో అనేక మంది ప్రజలు సైతం నేలకొరిగారు. శత్రు నిర్బంధానికి, శత్రు నిర్బంధం ఎదుర్కొంటూ అనారోగ్యాలకు వైద్యం అందక కొందరు కామ్రేడ్స్ అమరులయ్యారు. ఈ కామ్రేడ్స్ అందరూ విప్లవోద్యమ కర్తవ్య సాధనలో తమ రక్తాన్ని చిందించారు. ఈ ప్రజా వీరులు మృత్యుంజయులు. మనం ఎల్లప్పుడూ ఈ ప్రజా వీరుల పట్ల, అమరవీరుల పట్ల అత్యంత గౌరవాన్ని ప్రదర్శించాలి. వారు అందించిన స్ఫూర్తితో వారు వదిలివెళ్లిన కర్తవ్యాలను పరిపూర్తి చేయడానికి వారి ఆశయాలను, ఆదర్శాలను ఎత్తిపట్టాలి. వాళ్ల పోరాటం, త్యాగం, విజయాలు మనకు నిరంతరం ఉత్తేజాన్నిస్తాయి. వారు కన్నకలల్ని సాకారం చేసేందుకు చివరి రక్తపు బొట్టు ఉన్నంత వరకు పోరాడుదామని శపథం చేద్దాం.

అంతేకాక సమర రంగాన శత్రువుతో పోరాడుతూ గాయపడిన కామ్రేడ్స్ అందరూ త్వరగా కోలుకొని తిరిగి యుద్ధరంగంలోకి ఉత్సాహంగా దూకాలని సిఎంసి ఆకాంక్షిస్తోంది. పోరులో వారు ప్రదర్శించిన ధైర్యసాహసాలకు విప్లవాభినందనలు తెలియజేస్తోంది.

**ప్రియమైన కామ్రేడ్స్,**

ఈ సంవత్సరం వివిధ గెరిల్లాజోన్లలో పిఎల్‌జిఏ చేపట్టిన వివిధ ఎత్తుగడల ఎదురుదాడి క్యాంపెయిన్లు, ప్రతిఘటనా చర్యలలో అది సాగించిన చిన్న, మధ్య రకం, కొన్ని పెద్ద సైనిక చర్యలు రాజకీయంగా మంచి ప్రభావాన్ని వేశాయి.

దండకారణ్యంలో చారిత్రాత్మక జీరం ఘాటీ ఆంబుష్‌లో ప్రజా పీడకుడు, నరహంతకుడు సల్వాజుడుం నాయకుడు మహేంద్ర కర్మతో పాటు పది మంది పోలీసుల మరణం, బీహార్–ఝార్ఖండ్–ఉత్తర ఛత్తీస్‌గఢ్ స్పెషల్ ఏరియాలోని గిరిడి పట్టణం (ఝార్ఖండ్)లో ఖైదీల ఎస్కార్ట్ బలగాలపై జరిగిన ఆంబుష్‌లో ముగ్గురు పోలీసులను నిర్మూలించి, 6 గురిని గాయపరిచి, 8 మంది కామ్రేడ్స్‌ను విడిపించుకున్న ఘటన, లాతేహార్ జిల్లాలో (అమ్‌వాడిహా, ఝార్ఖండ్) ఏరియా ఆంబుష్‌లో 17 మంది కోబ్రా పోలీసులు మట్టిగరవడం, గయ జిల్లాలో మఝౌలీ ఆంబుష్‌లో 6 గురు పోలీసులతో సహా 8 మందిని హతం గావించడం, ఔరంగాబాద్ జిల్లా (బీహార్)లో గోహ ఆంబుష్‌లో 6 గురు పోలీసులను మట్టిగరిపించి, మరో 6 గురిని గాయపరచడం వంటివి పెద్ద చర్యలు కాగా, కుర్నపల్లి ఆంబుష్ (ఎన్‌టి), చైన్‌పూర్ దాడి (ఝార్ఖండ్), పాకుడ్ (కాటికుండ్) ఆంబుష్ (ఝార్ఖండ్), సత్తీఘాట్ నైట్ ఆంబుష్ (డికె), కిష్టారం

ఆంబుష్ (డికె), మినప ప్రతిఘటనా క్యాంపెయిన్ (డికె), భాలుయిలో ట్రెయిన్‌పై దాడి (బీహార్), కోసుల్‌పార ఆంబుష్ (డికె), రాళ్లగడ్డ ఆంబుష్ (ఏఓబి) వంటివి, అలాగే దండకారణ్యంలో శత్రు హెలికాప్టర్లపై తేమెలవాడ, మారుడ్‌బాకల వద్ద చేసిన దాడులు మధ్యరకం చర్యల కిందికి వస్తాయి. ఇవే కాక అనేక చిన్న రకం ఘటనలు, బూబీట్రాప్ ఘటనలలో సైతం శత్రువు పిఎల్‌జిఏ చేతిలో నష్టాలు చవిచూశాడు. మొత్తం మీద గత సంవత్సరం నవంబర్ నుంచి ఇప్పటి వరకూ దేశవ్యాప్తంగా మన పిఎల్‌జిఏ బలగాలు దాదాపు 110 మంది పోలీసులను తుదముట్టించగా, 130 మందికి పైగా గాయపరిచాయి. దాదాపు 70 ఆధునిక ఆయుధాలు శత్రు బలగాల నుంచి పిఎల్‌జిఏ స్వాధీనమయ్యాయి.

దండకారణ్య స్పెషల్ జోన్‌లో మినప ప్రతిఘటనా క్యాంపెయిన్‌లో వారం రోజుల పాటు ప్రజలు, మిలీషియా, మెయిన్‌ఫోర్స్, సెకండరీ ఫోర్స్ నూతనంగా ఏర్పర్చిన మినప పోలీసు క్యాంపును చుటుముట్టి చిన్న చిన్న చర్యలు, చికాకుపరిచే చర్యల ద్వారా వేధించి వెయ్యిమంది సంఖ్యతో ఉన్న ఆ క్యాంపును తరమటం ఒక నూతన అనుభవం. హెలికాప్టర్లపై పిఎల్‌జిఏ చేసిన దాడులలో తేమెల్‌వాడ ఆంబుష్‌లో గాయపడిన పోలీసు జవానును ఆసుపత్రికి తరలించేందుకు వస్తున్న హెలికాప్టర్‌పై చేసిన ఒక వీరోచిత దాడిలో హెలికాప్టర్ దెబ్బతిని, ఒక రేడియో ఆపరేటర్ తీవ్రంగా గాయపడి ఎమర్జెన్సీ లాండింగ్ చేయాల్సి రావడం, పువ్వార్ ఎన్‌సర్కిల్‌మెంట్ దాడిలో మనకు పెద్ద నష్టం చేసి హెలికాప్టర్‌లలో వాపస్ వెళ్లడానికి ప్రయత్నిస్తున్న ఆంధ్రప్రదేశ్ గ్రేహౌండ్స్ బలగాలపై మారుడ్‌బాక వద్ద సిఐని చంపటం, నలుగురు పోలీసులను తరమడం ద్వారా వచ్చిన అనుభవాలు పిఎల్‌జిఏకి తోడ్పడతాయి.

బీహార్-ఝార్ఖండ్ స్పెషల్ ఏరియాలో గిరిడి జిల్లా జైలులో మగ్గుతున్న మన కామ్రేడ్స్‌ను విడిపించడం కోసం అత్యంత సాహసంగా పట్టణ శివారులోనే నిర్వహించిన ఆంబుష్, లాతేహార్ జిల్లాలో కటిలా ప్రాంతంలోని అమ్‌వాడిహా గ్రామం సమీపంలో పిఎల్‌జిఏకు వ్యతిరేకంగా పెద్ద ఆపరేషన్ చేపట్టిన కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాలలో 17 మంది పోలీసులను నిర్మూలించి శత్రువును గట్టి దెబ్బతీసిన ఎత్తుగడల ఎదురుదాడి చర్య, ఔరంగాబాద్ జిల్లా గోహ్ ప్రాంతంలో నిర్వహించిన దాడి, డిమాలిషన్ ఆంబుష్ ఎత్తుగడను సమర్థవంతంగా వినియోగించుకొని విజయవంతం చేసిన మర్ఘౌలీ ఆంబుష్, పాకుడ్ (కాటికుండ్) ఆంబుష్, జనసమ్మర్ధ ప్రాంతంలో సర్‌ప్రైజ్ దాడి ఎత్తుగడలతో శత్రువును మట్టిగరిపించిన చైన్‌పూర్ దాడి, భాలుయి ట్రెయిన్ యాక్షన్‌లలో పిఎల్‌జిఏ తన పోరాట సామర్థ్యాన్ని ప్రదర్శించింది.

ఆంధ్ర-ఒడిశా సరిహద్దు స్పెషల్ జోన్‌లో దూకుడుగా వస్తున్న బిఎస్‌ఎఫ్ బలగాలను డిమాలిషన్ ఎత్తుగడ ద్వారా రాళ్లగడ్డ ఆంబుష్‌లో దెబ్బతీయడం, ఉత్తర తెలంగాణా స్పెషల్ జోన్‌లో చాలా కాలం తర్వాత కుర్నపల్లి ఆంబుష్‌లో గ్రేహౌండ్స్ పోలీసులను నష్టపరచడం

పాజిటివ్ అంశాలు.

ఇదే సంవత్సరం పిఎల్‌జిఏ చేసిన దాడుల్లో ప్రజలపై కత్తిగట్టిన బూర్జువా రాజకీయ నాయకులు, సల్వాజుడుం, పిఎల్ఎఫ్ఐ గూండాలు, నాయకులు కొంతమంది, ప్రజాయుద్ధానికి అడ్డంగా నిలిచిన, ఆపరేషన్ గ్రీన్ హంట్‌లో భాగంగా ప్రజలపై నిర్బంధానికి పూనుకుంటూ పోలీసులకు సమాచారాన్ని అందిస్తున్న ప్రజావ్యతిరేకులు, ఇన్‌ఫార్మర్లు దాదాపు 60 మంది పిఎల్‌జిఏ బలగాల చేతిలో కుక్కచావు చచ్చారు. ఫాసిస్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కిరాయి పోలీసు, అర్ధసైనిక బలగాలు సాగించే నిర్బంధానికి నిరసనగా కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ, ప్రజా శత్రువుల ఆస్తులను పిఎల్‌జిఏ నాయకత్వంలో వేలాది మంది ప్రజలు, ప్రజా మిలీషియా కదిలి ధ్వంసం చేశారు. విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలించే లక్ష్యంతో భారత పాలకవర్గాలు మోహరించిన భారత సైన్యాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ, బూటకపు ఎన్‌కౌంటర్లకు, సామూహిక ఊచకోతలకు, అక్రమ అరెస్టులకు, మహిళలపై పోలీసు అత్యాచారాలకు నిరసనగా, రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని వేలాది మంది ప్రజలు కదిలి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు, ప్రదర్శనలు నిర్వహించారు.

దేశవ్యాప్తంగా వివిధ గెరిల్లాజోన్లలో నిరంతరాయంగా జరిగిన పిఎల్‌జిఏ గెరిల్లా చర్యల వల్ల తన బలగాలను విశాల ప్రాంతాలలో వికేంద్రీకరించాల్సి రావడం వల్ల శత్రువు మరిన్ని బలగాలను మన కీలక ప్రాంతాల్లో చిత్తానుసారం మోహరించాల్సిన స్థితికి నెట్టబడ్డాడు. ఫలితంగా కీలక ప్రాంతాలలో ఒక మేరకు శత్రుదాడిని నిలువరించడంలో మనం విజయం సాధించగలిగాం.

## శత్రు దాడి పథకం

మే 25 దర్భాఘాటి ఘటనను సాకుగా తీసుకొని, పార్లమెంట్ ఎన్నికలు కూడా రానున్నందున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ గ్రీన్ హంట్‌ను మరింత తీవ్రతరం చేశాయి. భారత సైన్యం కోవర్టు పాత్ర పెరిగింది. ఆదివాసీ ప్రాంతాల్లో మైనింగ్, 'అభివృద్ధి' పథకాల కోసం చేసుకున్న వివిధ ఎంఓయులను బలప్రయోగంతో అమలు చేయడమే దీని లక్ష్యమని ఇప్పుడు అందరికీ స్పష్టమైన విషయమే. ఎందుకంటే, మే 17న ఎడ్స్‌మెట్ట నరసంహారంలో ముగ్గురు పిల్లలతో సహా 8 మంది ఆదివాసీల ఊచకోత ఈ ఘటనకు ముందే జరిగాయి. ఈ ఘటనకు ముందూ, తర్వాత కూడా బూటకపు ఎన్‌కౌంటర్లు కొనసాగుతూనే ఉన్నాయి. దోపిడి పాలక వర్గాలు అడవుల నుంచి ఆదివాసీలను తరిమివేయాలనే పథకంతో పనిచేస్తున్నారు. దీన్ని మరుగుపరిచి, ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్లు చేసిన దాడి ప్రజాస్వామ్యంపై, భావ ప్రకటన స్వేచ్ఛపై దాడి అనీ, నక్సల్స్‌కు వ్యతిరేకంగా పార్లమెంటరీ పార్టీలన్నీ ఒక్క తాటిపై నిలవాలనీ కేంద్ర అఖిలపక్ష సమావేశం తీర్మానించింది. హింసాత్మక పద్ధతుల ద్వారా (సాయుధ విప్లవం ద్వారా) పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కూలదోయాలనే మావోయిస్టు పార్టీ సిద్ధాంతాన్ని వ్యతిరేకించే

విషయంలో ఏమాత్రం రాజీ పడకూడదని అది నిర్ణయించింది. నక్సలైట్ల అణచివేతకై ఇప్పటి వరకు అనుసరిస్తున్న దాడులను మరింత తీవ్రతరం చేయాలనే దాంతో పాటు అదనంగా మరి కొన్ని అణచివేత చర్యల్ని చేపట్టాలని నిర్ణయించింది. నాయకత్వ నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం చేసే ప్రయత్నాల్లో భాగంగా ఉద్యమ అణిచివేతలో నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) పాత్ర పెరిగింది. మన ఉద్యమంపై కింద పేర్కొన్న దాడి అణచివేత పద్ధతులను/ ఎత్తుగడలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయి.

**1. నాయకత్వ నిర్మూలనపై కేంద్రీకరణ**

గతం నుండి సీసీ, ఎస్‌జెడ్‌సీ స్థాయి కామ్రేడ్స్‌ను నిర్మూలించడానికి తీవ్రమైన ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఇప్పుడు బహిరంగంగానే నాయకత్వ నిర్మూలనపై కేంద్రీకరించాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఉద్యమ ప్రాంతాల్లో విస్తృతమైన ఇన్‌ఫార్మర్ల నెట్‌వర్క్‌ను, కోవర్టులను తయారు చేసుకుని, వీళ్లు అందించే సమాచారం పైన ఆధారపడి మన నాయకత్వాన్ని (సీసీ, ఎస్‌జెడ్‌సీ) నిర్మూలించడానికి శతృవు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నాడు. ఒక్కో టార్గెట్ (సీసీ, ఎస్‌జెడ్‌సీ)ను ఛేదించడానికి వరుసగా 2–3 సంవత్సరాల పాటు శతృవు ప్రయత్నాలు చేస్తాడు. శత్రువు అసోంలో మన కేంద్రకమిటీ సభ్యులు కామ్రేడ్స్ పరేష్‌దా, మహేశ్‌లను మరి కొంతమంది కామ్రేడ్స్‌తో పాటు అరెస్టు చేశాడు. ఒక వైపు కేంద్ర, రాష్ట్ర నాయకత్వాన్ని నిర్మూలించడానికి ప్రయత్నిస్తూనే నిరంతరం అరెస్టులు చేయటం ద్వారా, కాల్పులు జరిపి హత్య చేయటం ద్వారా, బూటకపు ఎన్‌కౌంటర్లలో చంపివేయటం ద్వారా స్థానిక నాయకత్వాన్ని దెబ్బతీస్తున్నాడు. స్థానిక నాయకత్వం దెబ్బతినటం ద్వారా మన పార్టీ, పీఎల్‌జీఏ ప్రజల నుండి ఒంటరయ్యే ప్రమాదం ఉంది.

**2. కౌన్సిలింగ్, సరెండర్లు – సరెండరయిన వారిని విప్లవ ప్రతీఘాతకులుగా నిలబెట్టడం**

వేలాది బలగాలను దించి ఉద్యమ అణచివేత, నిర్మూలనా దాడుల్ని నిరంతరం తీవ్రతరం చేస్తూనే, ఉద్యమంలోని బలహీన శక్తుల్ని లొంగదీయడానికి శతృవు విప్లవకారుల కుటుంబాలతో కౌన్సిలింగ్ చేస్తున్నాడు. మహారాష్ట్రలోని గడ్చిరోలిలో గత సంవత్సరం డిసెంబర్ నుండి 'నవజీవన్' పేరుతో కౌన్సిలింగ్‌లు, సరెండర్ల క్యాంపెయిన్ కొనసాగుతుంది. శతృదాడిని తిప్పికొట్టి ఓడించగలుగుతామనే విశ్వాసంలేని కొద్దిమంది కౌన్సిల్సింగ్ వల్ల, శత్రు ప్రచారం, ప్రలోభాల వల్ల శతృవుకు సరెండర్ అవుతున్నారు. సరెండర్ అయన వారిలో గణనీయమైన సంఖ్యలో విప్లవ ప్రతీఘాతకులుగా (కౌంటర్ రివల్యూషనరీస్) మారుతున్నారు. వీరితో విప్లవోద్యమానికి చాలా ప్రతికూలతలు ఏర్పడుతున్నాయి. వీరితో గ్రామాలపై, పార్టీ, పీఎల్‌జీఏ యూనిట్లపై శతృవు దాడులు చేస్తున్నాడు. ఝార్ఖండ్‌లోని ఛత్రా జిల్లాలో విప్లవ ప్రతిఘాతుక టిపిసితో కలిసి కోబ్రా బలగాలు అత్యంత పాశవికంగా చేసిన దాడిలో బీహార్ ఆర్‌సిఎం కామ్రేడ్ ప్రశాంత్‌తో

సహా 10 మంది కామ్రేడ్స్ అమరులయ్యారు. టిపిసి, పిఎల్ఎఫ్ఐ విద్రోహులు సాగించిన దాడుల్లో మరికొంత మంది అమరులయ్యారు.

**3. కార్పెట్ సెక్యూరిటీ, జాయింట్ ఆపరేషన్స్**

విప్లవోద్యమ నిర్మూలనకై ఇప్పటికి మోహరించిన 4 లక్షల పోలీసు, అర్ధసైనిక, కమాండో బలగాలకు తోడుగా 27 నూతన బెటాలియన్లు, పారామిలటరీ బలగాలను దించుతున్నారు. బలప్రయోగంతో మైనింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (మౌలిక సదుపాయాలు) అభివృద్ధి కోసం భారీ స్థాయిలో అనేక శక్తులతో కూడిన అర్ధసైనిక బలగాలను మోహరిస్తున్నారు. రాష్ట్రాలలోని పోలీసు వ్యవస్థలను ఆధునీకరిస్తున్నారు. బలగాలకు శిక్షణ పెద్దయెత్తున కొనసాగుతోంది. శత్రువు ప్రధాన కేంద్రీకరణ మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, బెంగాల్, ఝార్ఖండ్, బీహార్, ఉత్తరప్రదేశ్‌లలోని గంగానది దక్షిణ ప్రాంతం వరకూ ఉన్న మన గెరిల్లా ప్రాంతాలపై ఉన్నది. వ్యూహాత్మకంగా ఆ ప్రాంతాలను ఒకదాని నుంచి మరొకదానిని వేరుచేయడానికి, వాటిని అణచివేయడానికి వాడు కార్పెట్ సెక్యూరిటీతో వాటిని చుట్టుముడుతున్నాడు. ఈ వ్యూహాత్మక పథకం ప్రత్యక్షంగా భారత సైన్యం పర్యవేక్షణ కిందే రూపొందించబడి అమలు చేయబడుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో నక్సల్ అణచివేతలో వచ్చిన అనుభవాలను అన్ని రాష్ట్రాలకు అందిస్తున్నారు.

కార్పెట్ సెక్యూరిటీ ద్వారా ఇప్పటి వరకు రోడ్లను ఆక్రమించుకున్న శతృవు ఇప్పుడు లోపలి గ్రామాల్లో క్యాంపులు వేయటం ప్రారంభించాడు. ఇందులో భాగంగా దండకారణ్యంలో 15-20 కొత్త క్యాంపులను, ఏఓబీలోని ఒడిశా ప్రాంతంలో 9 క్యాంపులు వేశాడు. బీహార్‌లో 25 నూతన ఎస్‌టిఎఫ్ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నాడు. ఝార్ఖండ్‌లో నక్సల్ హింసను రూపుమాపేందుకు ఒక ప్రత్యేక పథకాన్ని రూపొందిస్తున్నట్లు, నక్సల్స్‌పై నిరంతరాయంగా అర్ధసైనిక బలగాలు చేసే దాడులకు మద్దతుగా స్మాల్ యాక్షన్ టీములను ఏర్పాటు చేసినట్లు, ఇవి స్వతంత్రంగా ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రకటించాడు. మరోవైపు రోడ్ల నిర్మాణ పనులను ఉద్యమ ప్రాంతాలంతటా వేగవంతం చేశారు. కమ్యూనికేషన్లను అభివృద్ధి చేసుకునేందుకు ఉద్యమ ప్రాంతాల్లో 2,199 మొబైల్ టవర్లను ఏర్పాటు చేస్తున్నాడు. రాష్ట్రాల సరిహద్దుల్లో, జిల్లాల సరిహద్దుల్లో జాయింట్ ఆపరేషన్స్‌ను తీవ్రతరం చేశాడు. దండకారణ్యంలో పువ్వర్తి వద్ద నాలుగు వేల ఆంధ్ర, ఛత్తీస్‌గఢ్ బలగాలు, పారామిలిటరీ, కమాండో బలగాలు కలిసి జాయింట్ ఆపరేషన్ నిర్వహించి మనకు పెద్ద నష్టం చేశారు. ఈ దాడిలో ఎన్‌టీ ఎస్‌జెడ్‌సీఎమ్ కామ్రేడ్ సుధాకర్‌తో సహా 9 మంది కేకేడబ్ల్యూ కామ్రేడ్స్ అమరులయ్యారు. రానున్న రోజుల్లో ఈ జాయింట్ ఆపరేషన్స్ మరింత తీవ్రతరం కానున్నాయి.

**4. వైమానిక దాడుల కోసం (డ్రోన్, హెలికాప్టర్ దాడులు) సన్నాహాలు వేగవంతం చేయటం**

దేశంలోని సీఆర్‌పీఎఫ్‌ను ప్రధాన కౌంటర్ ఇన్‌సర్జెన్సీ బలగంగా తీర్చిదిద్దటంలో భాగంగా

కోబ్రా బెటాలియన్ల ఏర్పాటుతో పాటు, ఇప్పుడు సీఆర్‌పీఎఫ్‌కు డ్రోన్ విమానాల్ని సమకూర్చుతున్నారు. డ్రోన్ల ద్వారా పార్టీ, పీఎల్‌జీఏపై దాడులకు అన్ని రకాల సన్నాహాలను వేగంగా పూర్తి చేస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని భిలాయ్ పట్టణంలో డ్రోన్ల కోసం బేస్‌క్యాంపును ఐఏఎఫ్ ఏర్పాటు చేస్తున్నది. నాన్ కంబాట్ ఆపరేషన్లలో సైతం (లాజిస్టిక్స్, బలగాల తరలింపు తదితర) హెలికాప్టర్ గన్‌షిప్‌ల వాడకం మొదలైంది. లాజిస్టికల్ సపోర్టు పేరుతో మరిన్ని ఐఏఎఫ్ హెలికాప్టర్లు, దండకారణ్య ఉద్యమ అణచివేతకు నాగపూర్‌లో వాయుసేనకు చెందిన ఒక నూతన హెలికాప్టర్ యూనిట్ కేటాయించబడ్డాయి. నిజానికి వాటి లక్ష్యం గెరిల్లాలపై దాడి చేసేందుకు వినియోగించడం. రానున్న కాలంలో వైమానిక దాడులు ముఖ్య రూపం తీసుకోనున్నాయి.

**5. సంస్కరణలు–మానసిక యుద్ధం**

కార్పొరేట్ మీడియాను, ఇతర పద్ధతులను వినియోగించుకుంటూ మున్నెన్నడూ లేనిస్థాయిల్లో ప్రజలను, విప్లవకారులను మోసగించే, భ్రమలకు గురి చేసే మానసిక యుద్ధాన్ని నిర్వహిస్తూ మావోయిస్టులపై, విప్లవోద్యమంపై విషాన్ని చిమ్ముతున్నారు. ఇదంతా బూటకపు సంస్కరణలతో సమన్వయించి కొనసాగిస్తున్నారు. ఉద్యమ ప్రాంతాలలో సాయుధ బలగాలచే ఏదో ఒక సివిక్ యాక్షన్ ప్రోగ్రాం లేకుండా ఒక్క రోజు కూడా గడవడం లేదు. విప్లవ శిబిరాన్ని చీలదీసి, దోపిడి వర్గాల సామాజిక పునాదిని పెంచే సంస్కరణల్ని తీవ్రంగా కొనసాగిస్తున్నాడు.

కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న సమీకృత కార్యాచరణ పథకం (ఐ.ఏ.పీ.) కార్యక్రమానికి నిధులు పెంచడంతో పాటు దాన్ని మరో మూడేళ్లు పొడిగించారు. సివిక్ యాక్షన్ ప్రోగ్రాం (సీ.ఏ.పీ.) లు విస్తృతమయ్యాయి. జనజాగారణ్ మేళాలు జరుపుతున్నారు. కేంద్ర ప్రభుత్వం నక్సల్ ప్రభావిత 12 జిల్లాల్లో జీవనోపాధి భద్రతా కార్యక్రమాన్ని జూలై నెలలో ప్రారంభించింది. కేంద్ర అర్ధసైనిక బలగాలే నేరుగా ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టాల్సిందిగా ఆగస్టు నెలలో కేంద్రం ఆదేశించింది. ఝార్ఖండ్‌లో 'సరండా నమూనా'లో ఝుమ్రా డెవలప్‌మెంట్ పథకాన్ని మూడు వెనకబడిన జిల్లాల్లో అమలు చేస్తున్నారు. మహారాష్ట్రలో గడ్చిరోలి, గోందియా జిల్లాల్లో స్పెషల్ డెవలప్‌మెంట్ అథారిటీని, ఒడిషాలోని నవాపాడ జిల్లాలో సునాబేడ అభయారణ్యం విప్లవ స్థావర ప్రాంతం కాకుండా నిరోధించేందుకై సునాబేడ ఏరియా డెవలప్‌మెంట్ ఏజెన్సీని ఏర్పాటు చేస్తున్నారు. 'సరండా నమూనా'ను డికె, బిజె, ఒడిశాల్లోని మరిన్ని గెరిల్లా ప్రాంతాలకు విస్తరించారు. మావోయిస్టు ప్రాంతాలలో ఇప్పటికే అమలవుతున్న ఐఏపీ కాలపరిమితిని విస్తరించి మరో 1000 కోట్ల రూ॥లను కేటాయించారు. 'రోషిణి' పేరుతో యువకులకు ఉద్యోగాలిస్తామనే బూటకపు హామీలతో కూడిన పథకాన్ని రెండు జిల్లాల (సుక్మా, పశ్చిమ సింఘ్‌భూం) నుంచి 24 జిల్లాలకు విస్తరించారు. నక్సల్ ప్రభావిత రాష్ట్రాలలో సంవత్సరం అంతా పనిని కల్పిస్తామని

భ్రమలు కల్పిస్తూ, తద్వారా ప్రజలను ఉద్యమం నుంచి దూరం చేయగలుగుతామని శత్రువు యోచిస్తున్నాడు. ప్రజలకు 'మంచి పాలన' (విప్లవ ప్రతీఘాతక పాలన)ను అందించాలనే నినాదాన్ని బలంగా ముందుకు తెస్తూ తద్వారా నక్సల్ సమస్యను నిర్మూలించగలమని రాజ్య యంత్రాంగాన్ని ఐక్యంగా రంగంలోకి దింపుతున్నాడు. ప్రభుత్వ పథకాలను వ్యూహాత్మకంగా ప్రచారం చేసేందుకు క్యాంపెయిన్లు చేపడుతున్నాడు. మునుపెన్నడూ లేనివిధంగా పంచాయితీల, గ్రామ సభల అధికారాలను పెద్దయెత్తున ప్రచారం చేస్తూ, వాటిని బలోపేతం చేయడం ద్వారా విప్లవోద్యమాన్ని దెబ్బతీయాలని చూస్తున్నాడు. ప్రజల వద్దకు ప్రభుత్వ పాలనను తీసుకెళ్లడంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో పల్లె నిద్దుర, సద్భావనా యాత్రలు వగైరా చేపడుతున్నారు. విద్యార్థులను విప్లవోద్యమం వైపు ఆకర్షితులు కాకుండా చూడడం కోసం మహారాష్ట్రలో 'అప్‌లా మహారాష్ట్ర దర్శన్' పేరుతో కార్యక్రమాలను తీసుకుంటే, ఛత్తీస్‌గఢ్‌లో వారిని ఢిల్లీ తదితర పట్టణాలకు పర్యటనల పేరుతో తీసుకెళ్తున్నారు. ఎండాకాలం విద్యార్థులను తమ స్వంత గ్రామాలకు వెళ్లకుండా ఒకేషనల్ ట్రైనింగ్ (వృత్తి విద్యా శిక్షణ) ఇస్తున్నారు. వేలాది మంది యువతను పోలీసు, అర్ధ సైనిక, సైనిక బలగాలలోకి రిక్రూట్ చేసుకుంటున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో మాదిరిగానే అన్ని రాష్ట్రాలలో ఎస్‌పిఓలను పోలీసు బలగాలలో భాగం చేస్తున్నారు.

**కామ్రేడ్స్,**

అంతర్జాతీయంగా, 1930ల తర్వాత కాలంలో మునుపెన్నడూ లేనంతటి తీవ్రస్థాయిలో ఆర్థిక సంక్షోభం నిరంతరాయంగా కొనసాగుతున్న ఫలితంగా, హతాశులవుతున్న సామ్రాజ్యవాదులు ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ మొదలైన దేశాలలో హత్యలు-విధ్వంసకాండలను కొనసాగించడంతో పాటుగా సిరియా వంటి దేశాలపై దాడులు, ఇరాన్‌ను, ఉత్తర కొరియాను బెదిరించడం వంటివి పెరుగుతున్నాయి. రసాయనిక ఆయుధాలు ఉపయోగించిందనే సాకుతో అమెరికా సామ్రాజ్యవాదులు సిరియాపై దాడి చేసేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. దీన్ని రష్యా, చైనాలు గట్టిగా వ్యతిరేకిస్తున్నాయి. దీనితో సామ్రాజ్యవాదానికీ, పీడిత జాతులు-ప్రజలకూ మధ్య ప్రధాన వైరుధ్యం, ఇతర రెండు మౌలిక వైరుధ్యాలు పదునెక్కుతూ, మన దేశంలోనూ, ప్రపంచంలోనూ భౌతిక పరిస్థితులు విప్లవానికి మరింత అనుకూలంగా మారుతున్నాయి. అన్ని రకాల సామాజిక వైరుధ్యాలు పదునెక్కుతున్నాయి. వాటిని పరిష్కరించడం కోసం ప్రపంచవ్యాప్తంగా ప్రజలు మరింతగా విప్లవ పంథాను ఆమోదిస్తూ, ప్రచారం చేస్తూ, అందులో చేరుతున్నారు. ఆపరేషన్ గ్రీన్ హంట్‌కు వ్యతిరేకంగా, భారతదేశంలో ప్రజాయుద్ధానికి సంఘీభావంగా అంతర్జాతీయంగా సాగుతున్న క్యాంపెయిన్ మరింతగా సంఘటితమవుతూ, మన దేశంలో పోరాడుతున్న ప్రజలకు అవసరమైన నైతిక మద్దతును అందిస్తోంది. మన అమరుల గొప్ప త్యాగాలు, శత్రు బలగాలను మనం ప్రతిఘటిస్తుండడం, ప్రజాయుద్ధంలోకి ప్రజలను సమీకరించడం, అనేక అననుకూలతలను, కష్టాలను ఎదుర్కొంటున్నప్పటికీ అనేక

విజయాలు సాధిస్తుండడం అనే వాస్తవం, భారతదేశంలోని మన నూతన ప్రజాస్వామిక విప్లవానికి ఈ రకమైన మద్దతు సాధించడంలో కీలకమైన అంశాలు.

భారత పాలకవర్గాలు ప్రకటించిన దానికి సరిగ్గా భిన్నంగా భారత ఆర్థిక వ్యవస్థ మరింత సంక్షోభంలో కూరుకుపోతోంది. రూపాయి విలువ మునుపెన్నడూ లేని విధంగా దిగజారిపోతోంది. డీజిల్ ధరలు ప్రతి నెలా పెరుగుతాయని బహిరంగంగానే ప్రకటించి నిత్యావసర ధరల పెరుగుదలకు తలుపు బార్లా తెరవడం ద్వారా ప్రజలపై నిరంతరం వెంటాడే పెనుభారాన్ని మోపాయి. బడ్జెట్ లోటు, దీంతో పాటు ద్రవ్యోల్బణం పెరగడంతో విదేశీ వ్యవస్థాగత పెట్టుబడులు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెద్దయెత్తున వెనక్కిపోతుడడంతో దేశ స్థూల జాతీయ ఉత్పత్తి క్షీణదశ కొనసాగుతూనే ఉంది. దేశ, విదేశీ కార్పొరేట్ సంస్థలతో చేసుకున్న ఎంఓయులను అమలు చేయడానికి దోపిడి పాలకవర్గాల మీద ఒత్తిడి పెరుగుతున్నది. పాలకవర్గాల 'అభివృద్ధి నమూనా' పట్ల ప్రజలలో తీవ్రమైన అసంతృప్తికి దారితీస్తున్నది. దీంతో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పట్ల ప్రజలలో భ్రమలు తొలగిపోతుండడంతో ప్రతిఘటిస్తున్న ప్రజలపై మరింతగా క్రూరత్వాన్ని ప్రదర్శిస్తున్నారు.

తెలంగాణ ప్రజలు ఒక్కతాటిపై నిలిచి పోరుబాటలో నిలవడంతో గత్యంతరం లేని పరిస్థితులలో, తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని యు.పి.ఏ. ప్రభుత్వం ప్రకటించాల్సి రావడంతో ప్రజలు ఒక విజయం సాధించారు. ఈ ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ప్రేరణతో గూర్ఖాలాండ్, బోడోలాండ్, కామ్‌తాపుర్ వంటి ప్రత్యేక రాష్ట్ర ఆందోళనలు ఊపందు కుంటున్నాయి. కశ్మీరు ప్రజల స్వాతంత్ర్య ఆకాంక్షలు బలంగా రగులుతూనే ఉన్నాయి. అక్కడ భద్రతా బలగాల అత్యాచారాలకు వ్యతిరేకంగా పెద్దయెత్తున ప్రజా ప్రదర్శనలు సాగుతున్నాయి. మహిళలపై అత్యాచారాలు నానాటికి పెరిగిపోతుండడంతో సామ్రాజ్యవాద, భూస్వామ్య సంస్కృతికి వ్యతిరేకంగా మహిళలలో ఆగ్రహం తీవ్రతరమవుతోంది. ఈ అత్యాచారాలకు వ్యతిరేకంగా వారు పెద్దయెత్తున ప్రదర్శనలలో పాల్గొంటున్నారు. దేశవ్యాప్తంగా అనేక చోట్ల నిర్వాసితుల పోరాటాలు మిలిటెంట్‌గా కొనసాగుతూనే ఉన్నాయి. అద్భుతమైన ప్రస్తుత ఈ భౌతిక పరిస్థితిని మనం ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉంది.

## సెంట్రల్ మిలటరీ కమీషన్ పిలుపు :

**ప్రియమైన కామ్రేడ్స్, ప్రజలారా!**

నేడు భారత విప్లవోద్యమం గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఈ పరిస్థితిని ఎదుర్కొని విప్లవాన్ని విజయపథాన నడపడమే నేడు మన పార్టీ, పిఎల్‌జిఏ, ఆర్‌పిసిల, ప్రజాసంఘాల, ప్రజా మిలీషియా కర్తవ్యం. దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాను అనుసరించి సాగే విప్లవ యుద్ధాల్లో ఎగుడు-దిగుళ్లు, పురోగమన-తిరోగమనాలు, గెలుపు-ఓటమి-అంతిమంగా గెలుపు అనే

క్రమాన్ని అనుసరించి సాగుతూ విజయవంతమవుతాయి. చైనా, వియత్నాం విప్లవ యుద్ధాలు తిరోగమనాల్ని, ఓటముల్ని ఎదుర్కొంటూ అంతిమంగా విజయవంతమయిన తీరు ప్రపంచ విప్లవకారులకు నిరంతర ప్రేరణగా నిలుస్తాయి. భారత విప్లవోద్యమం కూడా నక్సల్బరీ, సోనార్‌పూర్ శ్రీకాకుళ ఉద్యమాల సెట్‌బ్యాక్‌ను మరెన్నో ఎగుడు-దిగుళ్లను, గడ్డు కాలాలను ఎదుర్కొంటూనే నేటి స్థితికి పురోగమించింది. భారత విప్లవ యుద్ధపు వ్యూహాత్మక లక్షణాలే ఈ పురోగమన తిరోగమనాలకు ప్రాతిపదిక. నేటి గడ్డు కాలాన్ని అధిగమించడానికి కూడా ఈ లక్షణాలే ప్రాతిపదికగా నిలుస్తాయి. శత్రువు వ్యూహాత్మకంగా కాగితపు పులి, ఎత్తుగడల రీత్యా నిజమైన పులి అని కామ్రేడ్ మావో బోధించారు. అయితే ఎత్తుగడల రీత్యా శత్రువుకు ఎన్నో బలహీనతలుంటాయి. ఆ బలహీనతలపై మన బలాన్ని కేంద్రీకరించి సాగించేదే గెరిల్లా యుద్ధం. ఈ యుద్ధ పద్ధతుల్ని అనుసరించి సాగే ఎత్తుగడల ఎదురుదాడుల్లో విజయాలు సాధిస్తూ, శక్తిని పెంపొందించుకుంటూ క్రమంగా వ్యూహాత్మకంగా విజయాలు సాధించే (వ్యూహాత్మక దాడి) స్థితికి ఎదుగుతాం. గడ్డు కాలాన్ని అధిగమించడానికై, పెంపొందుతున్న అనుకూల స్థితిని పూర్తిగా వినియోగించుకోవడానికై మన పార్టీ, పిఎల్‌జిఏలోని అన్యవర్గ ధోరణులను వదిలించుకుందాం. ప్రజా సంబంధాల్లోని లోపాలను సరిదిద్దుకుంటూ ప్రజలతో ఆత్మీయ సంబంధాలు పెంచుకుంటూ, బలమైన ప్రజాపునాదిని పెంచుకుందాం. నాయకత్వ నష్టాలను నివారించుకుంటూ, ప్రజాపునాదిని పెంచుకుంటూ శత్రు దాడిని ఎదిరిస్తూ అజేయమైన పార్టీగా, అజేయమైన ప్రజాసైన్యంగా, అజేయమైన ప్రజా ఉక్కుకోటను నిర్మించుకోవడానికి పురోగమించడమే నేటి పరిస్థితుల్లో మన రాజకీయ కర్తవ్యం. మొక్కవోని దృఢసంకల్పంతో, చెక్కుచెదరని ఆత్మ నిబ్బరంతో, అసమాన ధైర్యసాహసాలతో విజయ సాధనకు ముందుకు సాగుదాం. అంతిమ విజయం ప్రజలదే!

- ☆ పార్టీని బోల్షివీకరిస్తూ బలోపేతం చేద్దాం!
- ☆ దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాకు కట్టుబడి భారత నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని దృఢసంకల్పంతో కొనసాగిద్దాం!
- ☆ మన పార్టీనీ, విప్లవోద్యమాన్ని నిర్మూలించాలన్న దుష్ట లక్ష్యంతో పాలకవర్గాలు 'ఆపరేషన్ గ్రీన్ హంట్' రూపంలో కొనసాగిస్తున్న బహుముఖ దాడిని ఓడిద్దాం!
- ☆ ఎత్తుగడల ఎదురుదాడులను తీవ్రతరం చేస్తూ శత్రు నిర్మూలనా, ఆయుధాల స్వాధీనంపై కేంద్రీకరిద్దాం!
- ☆ వ్యవసాయ విప్లవం ఇరుసుగా సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక వర్గ పోరాటాన్ని తీవ్రతరం చేద్దాం!

☆ పిఎల్‌జిఏలో పార్టీ నాయకత్వాన్ని, రాజకీయ కృషినీ బలోపేతం చేద్దాం!

☆ పిఎల్‌జిఏ కమాండర్లకు, పోరాట యోధులకు, ప్రజా మిలీషియాకు, ప్రజలకు రాజకీయ-మిలటరీ శిక్షణను అందిద్దాం!

☆ పిఎల్‌జిఏలోకి పెద్దయెత్తున యువతీ యువకులను రిక్రూట్ చేసుకుందాం!

☆ పిఎల్‌జిఏలో ఉక్కు క్రమశిక్షణను అభివృద్ధి చేస్తూ దానిని అజేయమైన సేనగా అభివృద్ధి చేద్దాం!

☆ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) వర్ధిల్లాలి!

తేది : 17-9-2013

విప్లవాభినందనలతో,

**సెంట్రల్ మిలటరీ కమీషన్**

**భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)**